క్లుప్తంగా

మోడరన్ విజేత స్కాలర్‌షిప్ టెస్ట్‌కు విశేష స్పందన



పరీక్షకు వచ్చిన విద్యార్థులు

రామచంద్రపురం: ఇంటర్మీడియెట్ సెకండ్ ఇయర్ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఆదివారం మోడరన్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన విజేత స్కాలర్‌షిప్ టెస్ట్‌కు విశేష స్పందన లభించిందని మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు తెలిపారు. 14 జూనియర్ కళాశాలలకు చెందిన 439 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారన్నారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి మాట్లాడుతూ త్వరలో ఫలితాలు ప్రకటిస్తామని, విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేస్తామమని తెలిపారు.

జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు

కాజులూరు: గ్రామాలలో కోడిపందాలు, పేకాటలు, గుండాట వంటి జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గొల్లపాలెం పోలీస్‌స్టేషన్ ఎస్సై ఎస్.తులసీరామ్ అన్నారు. ఆదివారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ కోడిపందాలు, పేకాట, గుండాట వంటి జూదాలు నిర్వహిస్తే చట్టరిత్యా నేరమన్నారు. సంక్రాంతి సందర్భంగా ఎవరైనా రహస్య స్థావరాల్లో కోడిపందాలు నిర్వహిస్తే బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తామన్నారు.

జాతీయ శిక్షణకు సూర్యనారాయణ



కె.గంగవరం: పాణింగపల్లి ఉన్నత పాఠశాల బయలాజికల్ సైన్స్‌కు చెందిన పసిగాడి హరి సూర్యనారాయణ రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మైసూర్‌లో జరిగే జాతీయ శిక్షణకు ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 29 మంది ఉపాధ్యాయుల్లో హరిసూర్యనారాయణ ఒకరు. జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికవడం పట్ల సూర్యనారాయణను ఎంఈఓ నాగరాజు, ఎంపీపీ పంపన నాగమణి, జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మీ తదితరులు అభినందించారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



కార్డులు అందజేస్తున్న ఎంపీపీ సత్యవేణి

కపిలేశ్వరపురం: టేకిలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి వైఎస్సార్ సీపీ భరోసానిస్తుందన్నారు. నూతన కార్డులతో లబ్ధిదారుని కుటుంబ సంపూర్ణ వివరాలతో పాటు వైద్య సదుపాయం పొందే విధానాన్ని తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మట్టపర్తి పాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం మార్చరూ..



రోడ్డుకు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం

రామచంద్రపురం రూరల్: మేజర్ పంచాయతీ ద్రాక్షారామ బియ్యంపేటలో రహదారికి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని పక్కకు మార్చాలని ఆ పేట వాసులకు కోరుతున్నారు. రోడ్డు మధ్యలో స్తంభం ఉండడం ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ దృష్టికి స్థానికులు తీసుకుని వెళ్లారు. దీనితో మంత్రి వేణు ద్రాక్షారామ సబ్ స్టేషన్ ఏఈ శీలం యేసురాజును స్తంభం మార్చాల్సిందిగా ఆదేశించారు. అయితే ఇప్పటికీ మార్పు చేయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏఈ యేసు రాజును వివరణ కోరగా సాంకేతిక సమస్యల కారణంగా ఆలస్యమైన మాట వాస్తవమేనని, వారం పది రోజుల్లో స్తంభం పక్కకు మార్చి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మౌషి ఎన్నిక

రాయవరం: రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సహాయకుల శాశ్వత యూనియన్ ఎన్నికల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా యూనియన్ నుంచి షేక్ మౌషిని జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించారు. ఈ విషయాన్ని మౌషి ఆదివారం విలేకరులకు తెలిపారు. రాష్ట్ర వెటర్నరీ ఫెడరేషన్ సేవ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగినట్టు తెలిపారు. మూడు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు.

చదువుల గుడి.. కృత్తివెంటి బడి..



కృత్తివెంటి పేర్రాజు పంతులు స్థాపించిన పాఠశాల



పాఠశాలకు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విచ్చేసిన సందర్భంలో..



1906 ప్రాంతం తొలినాళ్లలో పాఠశాల ఇలా..



తొలినాళ్లలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

- వేలాది మందికి అక్షర జ్ఞానం
- ఏళ్ల చరిత్ర పాఠశాల సొంతం
- రేపు కృత్తివెంటి పాఠశాల వార్షికోత్సవం

రామచంద్రపురం: ॥ తెల్లదొరల గుండెల్లో అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు, కాకర్లపూడి వంశీయులు రాజగోపాలనరసరాజు, రాజాబహద్దూర్ రామచంద్రరాజుల విద్యాభ్యాసం.. సాహితీ ప్రియుల మదిలో అదృష్టదీపక్.. సంగీత ప్రియులకు వీనసొంపైన పాటలు వినిపించిన జేవీ రాఘవులు.. ప్రపంచాన్ని తన కెమెరాలో బంధించి చక్కటి మధురానుభూతులను మిగిల్చిన చోటా కే నాయుడు.. వీణామృందగ నిపుణులు ద్విభాష్యం నాగేష్‌బాబు.. ఇలా ఎంతో మందికి విజ్ఞానాన్ని అందించి, జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దింది కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయోన్న పాఠశాల. ఇక్కడ చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. ఈ పాఠశాల శత సరస్వతీ నిలయంగా పేరుగాంచింది.

పాఠశాల స్థాపన ఇలా...


కృష్ణా జిల్లా మచిలీపట్నం చెంత ఉన్న కృత్తివెన్ను గ్రామానికి చెందిన కృత్తివెంటి కృష్ణారావు కుమారుడు కృత్తివెంటి పేర్రాజు 1852లో కాకినాడలో జన్మించారు. వృత్తి రీత్యా న్యాయవాదిగా స్థిరపడిన కృత్తివెంటి పేర్రాజు ఆ నాడు రామచంద్రపురానికి ఒక కేసును వాదించేందుకు వచ్చారు. ఆ కేసు విషయంతో నిరక్షరాస్యులైన ఇద్దరు అన్నదమ్ములు తీరు ఆయనను కలచి వేసింది. తిరిగి కాకినాడ గుర్రపు బగ్గీలో వెళుతూ తన బంధ్రోతుతో కృత్తివెంటి పేర్రాజు పంతులు ఇలా అన్నారు. కాటన్ దొర ఆనకట్టకట్టారు. దీని వల్ల ఈ ప్రాంతంలో పంటలు పండుతున్నాయి. కాని దానితో సమానంగా వీరి బుర్రలు మాత్రం పెరగడం లేదు. విద్యలేని విత్తం అనర్థదాయకం. ఇక్కడొక పాఠశాల ఉంటే బాగుంటుందని అన్నారట. అందులో భాగంగానే ఆయన 1905లో జాతీయ పాఠశాలగా నామకరణం చేసి 4వ తరగతి నుంచి 8వ తరగతి వరకూ రామచంద్రపురంలో మిడిల్ స్కూల్‌ను స్థాపించారు. అప్పట్లో ఆలమూరు, అనపర్తి, వేళంగి, కోటిపల్లి తదితర సుదూర గ్రామాల నుంచి విద్యార్థులు వచ్చి చేరారు. ఈ కృత్తివెంటి మిడిల్ స్కూల్ 1906లో ఉన్నత పాఠశాలగా రూపాంతరం చెందింది. అందు కోసం కృత్తివెంటి పేర్రాజు పంతులు 94.21 ఎకరాలను దానం చేసి పాఠశాల అభివృద్ధికి వినియోగించాలన్నారు.

మొదటి మాస్టారు సీకే గోవిందరావు

1905లో పాఠశాలకు మొట్టమొదటి ప్రధానోపాధ్యాయుడిగా వీఎస్ రామదాసు పంతులు నియమితులయ్యారు. ఆయన తరువాత కేఎస్ రామమూర్తి 1907, డీపీ నరసింహం 1908లో వి జగన్నాథరావు హెచ్‌ఎంలుగా పనిచేశారు. అయితే 1909 అనంతరం వచ్చిన సీకే గోవిందరావు సుదీర్ఘ కాలం పాటు సుమారు 3 ఏళ్ల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఈ పాఠశాలను చదువుల తల్లిగా మార్చారు. దీంతో ఆయన పేరు నిలిచిపోయింది. 2006కి శత వసంతాలను పూర్తి చేసుకుంది. దీనిని పురస్కరించుకుని 2009లో పాఠశాలలో శతజయంతి ఉత్సవాలను ఆ నాటి వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రి వర్గంలోని పిల్లి సుభాష్‌చంద్రబోస్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.

మరెందరో కృషి ఫలితంగా..

పూర్వ విద్యార్థులైన శ్రీరాజా కాకర్లపూడి రాజగోపాలనరసరావు, రాజా రామచంద్రబహుద్దూర్, అద్దూరి పద్మాభరాజు, నందివాడ సత్యనారాయణరావు, చుండ్రు శ్రీహరిరావు తదితరుల కృషితో కృత్తివెంటి విద్యా సంస్థలు ఎంతో అభివృద్ధి చెందాయి. నియోజకవర్గానికి మొట్ట మొదటి మంత్రి పిల్లి సుభాష్‌చంద్రబోస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ పాఠశాలను సందర్శించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. వైఎస్‌ఆర్ హయాంలోనే కృత్తివెంటి ఉద్యాన పాలిటెక్నిక్, కృత్తివెంటి వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటయ్యాయి. మాజీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు హయంలో కృత్తివెంటి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారు.



పాఠశాలను స్థాపించిన కృత్తివెంటి పేర్రాజు పంతులు



కృత్తివెంటి పాఠశాలలో 6వ తరగతి చదివిన అల్లూరి సీతారామరాజు

క్రీడా ప్రాంగణం ఏర్పాటు ఇలా..

కృత్తివెంటి పేర్రాజు పంతులు చదువుతో పాటుగా క్రీడలకు ప్రాధాన్యం కల్పించారు. దీంతో ఆయన దానం చేసిన స్థలంటనే పట్టణానికి నడిబొడ్డున కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా మైదానం ఏర్పాటు చేశారు. ఇదే క్రీడా ప్రాంగణం నుంచి ఎంతో మంది జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు తయారయ్యారు. ఇక్కడ బాస్కెట్‌బాల్ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. అలాగే వైఎస్సార్ హయాంలో ఈ క్రీడా మైదానంలో జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు జరిగాయి. అనంతరం రాజ్యసభ సభ్యుడిగా పిల్లి సుభాష్‌చంద్రబోస్ నేతృత్వంలో డిజిటల్ లైబ్రరీ కూడా ఏర్పాటు చేశారు.

విలువలు, విశ్వసనీయతకు కట్టుబడిన సీఎం జగన్



కుందూరులో పింఛను సొమ్ము అందజేస్తున్న ఎంపీపీ నాగమణి తదితరులు



తాతపూడిలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ అబ్బు

కె.గంగవరం: రాజకీయాల్లో విశ్వసనీయతకు, ఇచ్చిన మాటకు కట్టుబడడం వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికే సాధ్యమైందని మరో సారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. మండల పరిధిలోని కుందూరు, కుందూరు సావరం, కుందూరు లంక గ్రామాల్లో ఆదివారం పెంచిన పింఛను సొమ్మును ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛను సొమ్ము 250 చొప్పున పెంచుకుంటూ నేడు రూ.3 వేలు లబ్ధిదారులకు ఇస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. హామీలను చిత్తశుద్ధితో అమలు చేసి దేశంలోనే ఆదర్శ సీఎంగా జగన్ నిలిచారని తెలిపారు. పెంచిన పింఛను సొమ్మును వృద్ధులు, వికలాంగులు, వితంతువులు సద్వినియోగం చేసుకుని రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేయాలని ఆమె కోరారు. సర్పంచ్ పంపన సత్యనందం, జిల్లా వ్యవసాయ సలహా కమిటి సభ్యులు బత్తుల అప్పారావు, బీసీ నాయకులు పంపన సుబ్బారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పారదర్శకంగా అందజేస్తున్న సామాజిక పింఛన్లతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఆసరాగా నిలుస్తుందని జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఎంపీటీసీ జిత్తుక వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు గూటం సత్యనారాయణ అన్నారు. తాతపూడిలో రూ.3వేలకు పెంచిన పింఛన్లను ఆదివారం పంపిణీ చేశారు. సామాన్య కుటుంబాలకు పింఛను సొమ్ము పెంపు ఆర్థికంగా భరోసానిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల సాగు సలహా మండలి సభ్యులు మేడిశెట్టి దుర్గారావు, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో..

గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు రూ.3వేలుకు పెంచిన పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఎంపీటీసీ గొల్లపల్లి సోనియా, శీలం భాస్కరరావు, ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు, వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు కట్టా మురళి, పీతల బంగారం, పార్టీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అరదాని శ్రీదేవి, కుడుపూడి విజయ్ పాల్గొన్నారు.

జన హృదయాల్లో సీఎం జగన్‌కు సుస్థిర స్థానం



వెదురుపాకలో పింఛన్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

రాయవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. రాయవరం పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఉప సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ తేతల సుబ్బరామారెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు, మంగతాయారు, వెంకటరమణ మాట్లాడుతూ గత సాధారణ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేసిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పింఛనుదారుల కష్టాలను తీర్చేందుకు ఇంటి వద్దకే పింఛన్లు, ఇంటి ముంగిటకే రేషన్ అందించి ప్రభుత్వం ఇదే అన్నారు. పింఛను రూ.3వేలకు పెంచి ఆర్థికపరమైన భరోసానిచ్చారన్నారు. మండలంలోని వెదురుపాక, వి.సావరం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు మల్లిడి సూరారెడ్డి, కాకి కృష్ణవేణిల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీని చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంటి రోజా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తమలంపూడి గంగాధరరెడ్డి, శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పులగం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

సచివాలయ స్థాయిలో ముగిసిన పోటీలు



వి.సావరంలో క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కపిలేశ్వరపురంలో జెర్సీలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

రాయవరం: గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతోనే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. వి.సావరంలో సర్పంచ్ కాకి కృష్ణవేణి, ఉప సర్పంచ్ వెలగల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులకు పరికరాల పంపిణీలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా ద్వారా గుర్తింపు వస్తోందన్నారు. ప్రభుత్వం విద్యతో పాటుగా క్రీడలకు కూడా సమ ప్రాధాన్యమిచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. ఎంపీడీవో కొవ్వూరి నరేంద్రరెడ్డి మాట్లాడుతూ సచివాలయ స్థాయిలో షెడ్యూల్ ప్రకారం క్రీడాపోటీలను నిర్వహించామన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేడిశెట్టి నాగమణి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ సిరికి కృష్ణారావు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు తమలంపూడి గంగాధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు కాకి కోటేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, నల్లమిల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి అన్నారు. గ్రామంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలోని క్రీడాకారులకు ప్రభుత్వం సమకూర్చిన జెర్సీలను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్టా మురళి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తోట చొరవతో గ్రామాల అభివృద్ధి



మాచరలో మాట్లాడుతున్న గోవింద్, విష్ణుమూర్తి

కపిలేశ్వరపురం: మండలంలోని మాచర, శ్రీరాంపురం, మాచర మట్టలు గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్సీ ఓతట త్రిమూర్తులు చొరవతోనే సాధ్యమైందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శీలం గోవింద్, మాచర సర్పంచ్ వాసంశెట్టి సునీత, పీఏసీఎస్ చైర్మన్ కర్రెడ్ల చంటిబాబు, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు వాసంశెట్టి విష్ణుమూర్తి ఆదివారం తెలిపారు. ఆయా గ్రామాల్లో గతంలో ఎన్నడూ జరగని విధంగా సీసీ రహదారులు, డ్రైనేజీలు, రైతు భరోసా కేంద్రం, నూతనంగా సచివాలయ భవనం, ఆరోగ్య క్లినిక్, పశువుల ఆసుపత్రి భవన నిర్మాణాలు జరిగాయన్నారు. ఈ వాస్తవాన్ని విస్మరించి ×బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ× పేరుతో గ్రామంలో పర్యటించిన టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడారని విమర్శించారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి లేదనడం ఎమ్మెల్యే వేగుళ్లకు తగదన్నారు. తమ గ్రామంలోని టీడీపీ కార్యకర్తలకే టీడీపీ కండువాలు కప్పి కొత్తగా పార్టీలోకి చేరినట్టు ప్రజలను ఎమ్మెల్యే వేగుళ్ల తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. మాట్లాడిన వారిలో శీలం రాంబాబు, దంగేటి సాయిబాబు, మద్దూరి గణపతి, హరనాథ్ పాల్గొన్నారు.

కాకినాడ వెళ్లి.. పింఛను అందించి..



మహిళకు పింఛను అందజేస్తున్న వలంటీర్

కపిలేశ్వరపురం: కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు వెదురుమూడికి చెందిన వలంటీర్ నాగాబత్తుల సునీలాదేవి శనివారం రాత్రి రూ.10వేలు పింఛనును అందజేశారు. అదే గ్రామానికి చెందిన జంగం రాణి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని తెలిసి, అక్కడకు వెళ్లి పింఛను అందజేశారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ నాయకులు నక్కా సింహాచలం ఉన్నారు.

చిన్నారుల గోవింద నామ సంకీర్తన



సంకీర్తన చేస్తున్న చిన్నారులు, అధ్యాపకులు

రామచంద్రపురం: ధనుర్మాసం సందర్భంగా స్థానిక శివాలయం వీధిలోని లలితా సంగీత శిక్షణాలయంలో ఆదివారం చిన్నారులు గోవింద నామ సంకీర్తన చేశారు. శిక్షణాలయ సమన్వయకర్త గరిమెళ్ల రామకృష్ణ, సంగీత అధ్యాపకులు గరిమెళ్ల వి.లక్ష్మీ సత్యవతి విద్యార్థులు తల్లిదండ్రులు బృందం గోవింద నామ సంకీర్తన ఆలపిస్తూ శిక్షణాలయం నుంచి స్థానిక అగస్త్యేశ్వరాలయం(శివాలయం) చుట్టూ పరిక్రమణ చేశారు. దీనిలో ర్వాహకులు గరిమెళ్ళ రామకృష్ణ, జుత్తిక వీర్రాజు, దోర్బల ప్రకాష్, కందర్ప రఘు, ఐశ్వర్య, వార్డు కౌన్సిలర్ వాడ్రేవు సాయి ప్రసాద్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యదేవుని వ్రతాలు



సత్యదేవుని వ్రతం నిర్వహిస్తున్న అర్చకులు



వ్రతంలో పాల్గొన్న దంపతులు

రామచంద్రపురం రూరల్: దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న రమాసత్యవతీ సమేత సత్యనారాయణస్వామి ఆలయం వద్ద ఆదివారం ధనుర్మాస ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని 120 మంది దంపతులతో సామూహిక సత్యదేవుని వ్రతం నిర్వహించారు. దేవస్థానం ఈఓ పితాని తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పురోహితులు, వేద పండితులు వ్రతాలను ఆచరించారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.

వంతెనకు నిధులు మంజూరు చేయాలి



కోరంగి కెనాల్‌పై అసంపూర్తిగా ఉన్న వంతెన

కాజులూరు: తణుకువాడ మంజేరు గ్రామాల మధ్య కోరంగి కెనాల్‌పై దొరగారిపాలెం వద్ద నిర్మించిన వంతెన అసంపూర్తిగా మిగిలిపోయింది. సుమారు 12ఏళ్ల క్రితం జిల్లా పరిషత్ నిధులు రూ 2.80 లక్షలతో అధికారులు వంతెన నిర్మాణం చేపట్టారు. నిధులు సరిపడకపోవడంతో కాలువపై శ్లాబ్ ఏర్పాటు చేసి ఇరువైపులా అప్రోచ్ నిర్మాణాన్ని, రక్షణ గోడల నిర్మాణాన్ని వదిలేశారు. దీంతో వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. వాహనాల రాకపోకలకు అవకాశం లేకపోవడంతో స్థానికులు కనీసం సైకిల్, మోటారు సైకిల్ వంటి వాహనాలు ప్రయాణించేందుకైనా వీలు కల్పించుకోవాలనే ఉద్దేశంతో వంతెనకు ఇరువైపులా గ్రావెల్ మట్టి వేసి రాకపోకలకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే రక్షణ గోడలు లేకపోవడంతో వాహనాలు అదుపు తప్పి పంటకాలువలోనికి బోల్తా పడున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. దొరగారిపాలెంలోని ప్రజలు బయటి ప్రపంచంలోనికి రావాలంటే ఈ వంతెన దాటి ప్రయాణించాల్సిందే. అధికారులు స్పందించి ఈ అసంపూర్తి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని భాధిత ప్రజలు కోరుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతో పేదలకు మేలు



లబ్ధిదారులకు క్యాలెండర్లు, కార్డులు పంపిణీ చేస్తున్న నాయకులు

కె.గంగవరం: కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తుందని వాటితో ప్రజలు మేలు జరుగుతుందని బీజేపీ అసెంబ్లి కన్వీనర్ దూడల శంకరనారాయణ అన్నారు. కుందూరులో ఆదివారం వికసిత్ భారత్ కంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ గ్యాస్ కనెక్షన్ ఇవ్వడంతో పాటు సబ్సిడీపై సిలెండర్‌ను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. దీంతో పాటు వైద్య రంగంలోనూ రాయితీలు, బియ్యం అందిస్తుందన్నారు. అనంతరం లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఎంపీపీ పంపన నాగమణి, సర్పంచ్ పంపన సత్యానందం, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు బత్తుల అప్పారావు, బీసీ నాయకులు పంపన సుబ్బారావు, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రేవు శ్రీనుకు రాజుబాబు పరామర్శ



రేవు శ్రీను మాతృమూర్తి నివాళి అర్పిస్తున్న రాజుబాబు

కపిలేశ్వరపురం (మండపేట): మాతృ వియోగంతో బాధపడుతున్న కె.గంగవరం మండలం కోటిపల్లికి చెందిన రేవు శ్రీనును మండపేటకు చెందిన వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ (రాజుబాబు) పరామర్శించారు. కోటిపల్లిలోని రేవు శ్రీను నివాసానికి వెళ్లి ఆయన మాతృమూర్తి సూర్యకాంతం చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో మండపేట పీఏసీఎస్ చైర్మన్ పెంకే గంగాధరం, 16వ వార్డు కౌన్సిలర్ మెండు బాపిరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు రామోజు కృష్ణ ఉన్నారు.